## పనిచేస్తున్న సంస్థకు కన్నం

**కంపెనీ నగదును తరలిస్తూ పోలీసులకు పట్టుబడిన ఉద్యోగులు**



పోలీసుల అదుపులో నిందితులు

బాలానగర్, మార్చి 8: కంచె చేను మేసిన చందంగా.. కంపెనీ నగదును అక్కడడే పనిచేస్తున్న ఉద్యోగులు కాజేసేందుకు కుట్రపన్నారు. నగదును తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను బాలానగర్ ఎస్‌వోటీ పోలీసులు పట్టుకొని బాలానగర్ పోలీసులకు అప్పగించారు. సీఐ నవీన్‌కుమార్ తెలిపిన వివరాలు.. కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధి గిరినగర్‌లో నివాసముంటూ స్థానికంగా బాలాజీ స్టీల్ ట్రేడర్స్ కంపెనీలో పని చేస్తున్న మున్నాకుమార్ (33), కళ్లు రాయ్ (32), హరీందర్‌సింగ్ (47) శుక్రవారం సంస్థకు చెందిన నగదును కాజేసేందుకు తరలిస్తుండగా.. రూ.19లక్షల 2వేల నగదును ఎస్‌వోటీ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# సైబర్ నేరాలపై.. సందేశాత్మక అవగాహన

**ఆన్‌లైన్ మోసాలపై బాధితుల నుంచి నేరుగా సందేశాలు**

**వాట్సాప్, టెలిగ్రామ్ ట్రేడింగ్ ప్రకటనలు నమ్మొద్దని సిటిజన్లకు సూచన**

**ముమ్మరంగా అవగాహన కల్పిస్తున్న సైబర్‌క్రైమ్ పోలీసులు**



సిటీబ్యూరో, మార్చి 8 (నమస్తే తెలంగాణ): 'హలో అండి. నా పేరు రాజారాం. నేను హైదరాబాద్‌లో ఉంటున్నాను. ట్రేడింగ్ పేరుతో నా వాట్సాప్‌కు మేసేజ్ వచ్చింది. ఆ మేసేజ్‌కు స్పందించిన నేను ముందుగా తక్కువ పెట్టుడి పెట్టాను. రూ.20 వేల లాభం చూపారు. దీంతో నేను వెంటనే స్పందించాను. ఎక్కువ మొత్తం పెట్టుబడి పెట్టాను. నాకు డబ్బు అవసరమై.. విత్ డ్రా చేసుకోవడానికి ప్రయత్నించాను. కాగా ఆ యాప్ నుంచి అప్షన్ తీసేశారు. ఇలా నేను రూ.89 లక్షలు మోసపోయాను. మీరు ఎవరు కూడా వాట్సాఫ్, టెలిగ్రామ్‌లలో వచ్చే ట్రేడింగ్ మేసేజ్‌లకు స్పందించవద్దు.. ట్రేడింగ్ పేరుతో మోసం చేసేందుకు సైబర్‌ఛీటర్స్ సిద్ధంగా ఉన్నారు. అప్రమత్తంగా ఉండాలి' అంటూ ఒక బాధితుడు ప్రజలకు సూచించాడు..

### నమ్మించే విధంగా మాటలు..

☞ వాట్సాప్, టెలిగ్రామ్‌లలో సైబర్‌నేరగాళ్లు మేసేజ్‌లు పంపిస్తుంటారు. మరికొందరు గ్రూప్‌లో తయారు చేసి ట్రేడింగ్ అనాలసిస్ట్ అంటూ ఆ గ్రూపుల్లో డిస్కషన్ చేస్తుంటారు. ఆ డిష్కన్లలో సైబర్‌నేరగాళ్ల ముఠానే పాల్గొంటుంది. ప్రశ్నలు అడిగిది వారే.. సమాధానాలు చెప్పేది వాళ్లే. ఆ చర్చల్లో జరిగే సంభాషణలు చూసి అప్పుడప్పుడే అందులో కొత్తగా చేరిన వారు అబ్బా నిజమే కదా అనుకుంటారు. ఎవరో ఒకరు టెంప్ట్ అయి మేం కూడా ట్రేడింగ్ గూర్చి తెలుసుకోవాలని అనుకుంటున్నామంటూ మాటలు కలిపారంటే.. ఇక అంతే. అన్ని విషయాలు చర్చించిన తరువాత తక్కువ మొత్తంలో పెట్టుబడి పెట్టించి కొంత లాభం పంపిస్తారు. లాభం రాగానే.. ఇదంతా నిజమని నమ్మి భారీ మొత్తంలో అందినకాడికీ దోచేస్తారు. ఇదంతా సైబర్‌నేరగాళ్లు ప్రత్యేక యాప్‌లతో నిర్వహిస్తూ అమాయకులను అట్టే నమ్మిస్తారు.

### తక్కువ పెట్టుబడికి విత్‌డ్రా ఆప్షన్..

☞ మొదట తక్కువ పెట్టుబడి పెట్టినప్పుడు విత్‌డ్రా అప్షన్ పనిచేస్తుంది. ఆ తరువాత బాధితుడిని మాటల్లో పెట్టి నెమ్మదిగా ఎక్కువ మొత్తంలో పెట్టుబడి పెట్టిస్తూ వెళ్తారు. స్క్రీన్‌పై లాభాలు భారీగా కన్పిస్తుంటాయి. అయితే అప్పటికే బ్యాకెండ్‌లో విత్‌డ్రా అప్షన్ తొలగిస్తారు. అప్పటికే కొంత మొత్తం పెట్టుబడి పెట్టి ఉండే బాధితులు, ఇంకొంచెం పెడితే ఎక్కువ లాభాలొస్తాయనే యావతో పెట్టుబడి పెడుతూ వెళ్తారు. అనుమానం వచ్చినా మధ్యలో నుంచి బయటకు వెళ్లకుండా.. ఇంకోసారి ప్రయత్నం చేద్దామనుకునే వాళ్లు కొందరు మరింత ముందుకు వెళితే ఆర్థికంగా భారీగా నష్టపోవడం ఖాయం.

### బాధితుల నుంచే సందేశాలు..

☞ ప్రతిరోజూ సైబర్ మోసాలపై పదుల సంఖ్యలో బాధితులు సైబర్ ఠాణాల్లో ఫిర్యాదులు చేస్తుంటారు. ఇందులో కొందరు బాధితులు తమ పేరు బయట పడొద్దనుకొని గప్‌చుప్‌గా ఉంటారు. అయితే మరికొందరు మాత్రం నాలాగ.. ఇంకొకరు మోసపోవద్దని భావిస్తుంటారు. ఇలాంటి వారి నుంచే తాము మోసపోయాం.. మీరూ మోసపోవద్దనే సందేశాలు ఇప్పిస్తున్నారు. సైబర్ నేరాలను కట్టడి చేసేందుకు సైబర్‌క్రైమ్ పోలీసులు పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

## నేడు మేడ్చల్ జిల్లాలో సీఎం పర్యటన



ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ గౌతమ్

మేడ్చల్, మార్చి 8 (నమస్తే తెలంగాణ): మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి శనివారం పర్యటించనున్నారు. డ్వాక్రా గ్రూప్ మహిళలతో నిర్వహించే ముఖాముఖి కార్యక్రమ ఏర్పాట్లను కండ్లకోయలో కలెక్టర్ గౌతమ్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

కండ్లకోయలో స్వయం సహాయక సంఘాల మహిళలతో ముఖ్యమంత్రి ముఖాముఖి అనంతరం గుండ్ల పోచంపల్లిలో జరిగే ఎన్నికల శంఖారావం కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరారు.

## సిటీ కమిషనరేట్‌లో కీలక పోస్టులు ఖాళీ

**ఇప్పట్లో భర్తీ అయ్యేనా..?**

సిటీబ్యూరో, మార్చి 8 (నమస్తే తెలంగాణ): నగర పోలీస్ కమిషనరేట్‌లో రోజులు గడుస్తున్నా కీలకమైన ట్రాఫిక్, క్రైమ్, స్పెషల్ బ్రాంచ్ విభాగాధిపతులను ప్రభుత్వం నియమించడం లేదు. అసలు ఆయా పోస్టులకు అధికారులను ఇప్పట్లో నియమిస్తారా? అని నగర పోలీస్ సిబ్బందిలో చర్చ జరుగుతుంది. ఇక్కడ స్పెషల్ బ్రాంచ్ జాయింట్ సీపీగా పనిచేసిన జోయెల్ డెవిస్ బదిలీపై వెళ్లారు. ఇప్పటికీ ఆయన స్థానంలో పూర్తిస్థాయి అధికారిని నియమించలేదు. ఆ క్రమంలోనే నగర ట్రాఫిక్ అదనపు సీపీ విశ్వప్రసాద్, అదనపు సీపీ(క్రైమ్స్) రంగనాథ్ అతితక్కువ సమయంలోనే పార్లమెంట్ ఎన్నికల కోడ్ నేపథ్యంలో బదిలీ అయ్యారు. ఆయా స్థానాల్లో నూతన అధికారులను ఇప్పటి వరకూ నియమించలేదు. ఈ పోస్టులు సైతం ఖాళీగా ఉండడంతో ఆ భారమంతా ఇప్పుడు డీసీపీలపైనే పడుతోంది. పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ కూడా త్వరలో రానుండగా.. హైదరాబాద్‌లో రెండు పార్లమెంట్ నియోజకవర్గాలున్నాయి. ఐజీ, డీఐజీ స్థాయిలో అధికారులను ఇప్పుడు బదిలీ చేయడమా? లేక లోక్‌సభ ఎన్నికల తరువాతే పూర్తిస్థాయిలో నియామకాలు చేపట్టాలా? అనే విషయాల్లో ఉన్నత స్థాయిలో తగిన నిర్ణయం తీసుకోలేక పోతున్నట్లు వాదన వినిపిస్తోంది. వచ్చే వారంలో లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశాలున్నాయి. ఈ నేపథ్యంలో ఈ మూడు విభాగాల అధికారుల నియామకాలపై ప్రభుత్వం ఎటూ తేల్చుకోలేకపోతుందని అధికారులు చర్చించుకుంటున్నారు.


## నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

### BORE WELLS



★శ్రీ వెంకటేశ్వర బోర్‌వెల్స్: 4 1/2 - 800 Fts., 6 1/2 - 2000 Fts., రీబోర్ & ఫ్లషింగ్ రీజనబుల్ ప్రైస్. సంప్ర: శ్రీనివాస్‌రెడ్డి, ఫోన్: 9000193999, 90002 93999. NT-313891

### PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-319968

### PEST CONTROL



★చెదలు, బొద్దింకలు నివారణ. న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-319766

★ARG పెస్ట్ కంట్రోల్, సర్వీస్, చెదలు 2BHK 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/- చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736. NT-319960

### GOLD FINANCE



★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-319987

### FINANCIAL SERVICES

★With / Without Income Proof & Building Permission Plan. Plot / House Purchase / Constn. / Mortgage / Takeover & Topup / NRI / Existing Industry with Latest 1 Yr. Registered Documents & without Old Link Documents can be processed. Ultimate Finsers. Ph: 9246578746. NT-313899

★Without I.T. Returns, Cash Sal, Cibil issues, Latest Registration Documents provide Home & Mortgage, Car Loans from Banks $ NBFC. Ph: 9618515325 / 9989685880. NT-319958

### TOURS & TRAVELS



★27/03 - 8 జ్యోతిర్లింగాలు, 4 ద్వారకలు 13 రోII; ★11/04 - కాశీ, నేపాల్, ముక్తినాథ్ 13 రోII; ★29/04 - రామేశ్వరం - 22 యాII, 10 రోII; ★29/04 - భువనేశ్వర్, గిరిజాదేవి, బైద్యనాథ్, కలకత్తా, గంగాసాగర్, గౌహతి కామాఖ్య; ★11/05 - ఆదికైలాష్ మరియు బద్రి, కేదార్, అష్టవినాయకులు, కర్ణాటక యాత్రలకు సంప్రII భాస్కరరావు, 9848486847. NT-311575

★మహాదేవ టూర్స్: ప్రతినెల కాశీ యాత్ర, 11/04 - కామాఖ్య; ★12/05, 26/05 - చార్‌ధామ్; ★02/07, 16/07 - నవదేవి అమర్‌నాథ్; ★25/04 - ముక్తినాథ్; ★11/04 - రామేశ్వరం @ 9908844377. NT-311964

### HOME TUTIONS

★Home Tutions for Classes upto 10 (CBSE / ICSE / STATE), Intermediate, Degree, BE / B.Tech., IIT & NEET Foundation, Mains & Advanced, Chess by Talented Tutors. Welcome Male, Female Tutors. Contact: Ascent Study Circle, Ph: 9912353330, 9912340561. NT-319715

### RENTAL-GUEST HOUSE

★Guest House / Function Hall at Shamshabad for Marriages / Birthday /Cinema Suitings / Serials & Other Events. 8328120057, 9542350159. NT-311851

### LAND FOR SALE

45 ఎకరముల వ్యవసాయ భూమి అమ్మబడును. HYD. నుండి 65 KM. ఎర్రటి నేల, ZP రోడ్ ఫేసింగ్, పుష్కలంగా నీటి వసతి కలదు. No Brokers. 9553973999/ 7995005999

### PLOT FOR SALE



★Shamirpet, Medchal Dist.-194 Sq.yards - Plot for Sale. Akshita Inspiring Edge, Plot No. 44, HMDA Fully Developed Layout. Ph: 9703544199. NT-311541

★Open Plot 267 Sq.yrds, N/W Facing, Both 40' Road Facing, Aushapur, Near Highway Road, Ghatkesar. Ph: 9603159939. NT-311576

★షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఔట్‌లో ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో, 0% ఇంట్రెస్టుతో, 20 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, ఫ్రీ సైట్ విజిట్ కొరకు సంప్ర: 9949695027. NT-319836

★కేవలం 6 లక్షలకే ప్లాటు శ్రీగంధం చెట్లతోపాటు. కేవలం 8.50 లక్షల ప్లాటుతో ప్రతినెల రూ. 12,000/- రెంటు నెలకు. 7893397527. NT-311590

★Plot for Sale Bhongir, Rajapeta Gandhamala, Mahabubnagar Bothpur, HMDA, YTDA DTCP, Farm Sites. EMI Avl. 9392333567 1 Week only. NT-320385

### HMDA PLOTS

★వరంగల్ హైవే భువనగిరిలో HMDA & RERA Rs. 14,000/-, వంగపల్లిలో DTCP Resorts సౌకర్యంతో Rs. 11,000/-, జనగాంలో DTCP 6,000/-. స్పాట్ రిజిస్ట్రేషన్. 8464919899. NT-319744

### HMDA & RERA PLOTS

★3-5 సంవత్సరాలలో Future City భువనగిరిలో 200 ఎII AIIMS హాస్పిటల్ దగ్గర్లో HMDA & RERA ప్లాట్లు 60% లోన్‌తో గేటెడ్ కమ్యూనిటీలో కలవు: 8109994456. NT-320386

### యాదాద్రి To భద్రాచలం హైవే

★వరంగల్ హైవే భువనగిరి మండల్ HMDA లిమిట్స్‌లో గIIకేII 4,499/- నియర్ 100 Ft. బస్ రోడ్, 16 మలబార్ మొక్కలతో, 24/7 సెక్యూరిటీ కాంపౌండ్‌వాల్, 5 గ్రాII Gold ఫ్రీ. లిII ఆఫర్: 7989909529. NT-320387

### లాంచింగ్ ఆఫర్

★బెంగుళూరు హైవే DTCP అప్రూవ్డ్ కేవలం: రూ. 9,999/-, వరంగల్ హైవే: రూ. 5,500/- & ఫాంప్లాట్లు: రూ. 2,500/-. మీ పిల్లల బంగారు భవిష్యత్తుకై సంప్ర: 9666703666. NT-320384

### VILLAS SALE

@ SHANKARPALLI ₹6200/- Per Sft 2830 Builtup Area RERA Approved Bank Loan Avaliable For More Details 9000423458

### FARM PLOTS FOR SALE

★GBR గ్రూప్ వారి అద్భుతమైన ఆఫర్: కేII 6,999/- VIJ హైవే రామోజి ఫిలింసిటీ దగ్గరలో L.B.నగర్ నుండి 28 కి.మీ.లో సైట్ కలదు. గేIIఆIIడెII విత్ ఫ్రూట్స్ ప్లాంటేషన్ (17 రకాలు). Ph: 9989032598. NT-319748

### LAND FOR SALE


★హైదరాబాద్ నుండి నర్సాపూర్ హైవేలో కౌడిపల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ ఫార్మ్ ల్యాండ్‌లో గజం కేవలం 3 వేలకే. స్పాట్ రిజిస్ట్రేషన్ చేయబడును. మార్కెటింగ్ టీం కావలెను. Ph: +91 9030591797. NT-311558

★ప్రజ్ఞాపూర్ రింగ్ రోడ్ దగ్గర జగదేవ్‌పూర్ రోడ్‌కు 0.4 Kmలో 30 గుంటల Land అమ్మకమునకు కలదు. 1 గుంటకి 3 లక్షల 50 వేలు. Ph: 8897542838. NT-319990

### LAND FOR SALE / RENT

★3500 Sy. Commercial Land with 8000 Sft. RCC Building suitable for Hospitals, Petrol Bunks, Institutions, Function Halls. Facing (240 rft), Vemulawada Bypass Road at Sapthagiri Colony, Karimnagar is for Sale/Rent. Call: 9515372251. NT-53090

### FLAT FOR SALE



★Ready to Move: Hayathnagar Near Vijayawada Highway Beside Bus Stop Sup. Luxurious 3BHK Flats, 2 Side 30' Rd. Ph: 9247326642 / 9849801477. NT-327956

### HOUSE FOR SALE



★కేవలం 39.50 లక్షలకే INDP. కలెక్టరేట్ రోడ్, మంగళ్‌పల్లి, ORR సాగర్ రోడ్. 7893397527. NT-311537

### WANTED

jobs Apply Now!

★అర్జెంట్‌గా కావలెను: అబిడ్స్, కింగ్ కోఠి మరియు బంజారా హిల్స్‌లోని ప్రముఖ హాస్పిటల్స్‌లో పనిచేయుటకు Female పేషెంట్ కేర్ అసిస్టెంట్లు మరియు హౌస్‌కీపింగ్ సిబ్బంది కావలెను. జీతం: Rs. 13,000/-+ESI/PF/GPA, 8 గంటలు డ్యూటీ/వీక్లీ ఆఫ్. 7673981961 / 9177853419. NT-96828

### WANTED

★సెక్యూరిటీ గార్డ్స్ M/F ASO, కంప్యూటర్ ఆపరేటర్, హౌస్‌కీపింగ్, ఆఫీస్ బాయ్, ఎక్స్ సర్వీస్‌మెన్, సెక్యూరిటీ గార్డ్స్ మియాపూర్. రూమ్ ఫ్రీ. 15-30 వేలు, ఏజ్: 50 ఇయర్స్ లోపు. All ఏరియాస్. ఫోన్: 9030121804. NT-313895

★డ్రైవర్ అవసరం! హైదరాబాద్‌లో ఎవరెస్ట్ ఫ్లీట్ CNG కార్ డ్రైవ్ చేయండి మరియు నెలకు రూ. 25,000/- సంపాదించండి!! +91 9324912075కి కాల్ చేయండి. NT-00230

★Sales and Marketing for Branded Refractory Products. Qualification: Ceramic Engineering. Experience: Min. 2 years. Location: Hyderabad. Contact: 8667441404 / 9790007121. Mail id: babu@sriappenterprises.com NT-311640

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073. NT-311806-All

### FIELD SUPPORT ENGINEERS

★Hiring: Jetking Technologies (Ameerpet & Kukatpally) Field Support Engineers. Qlf: 10+2 H/W Related Course on Laptop and Desktops, Exp: 6m + above. Sal: 21K + Insu + Allow, Bike Must + Valid Licence. Contact: 9505342949, 9346968427. NT-319769

### టైలర్స్ & కట్టింగ్ మాస్టర్స్

★యూనిఫామ్స్ స్టిచ్చింగ్ చేయుటకు అర్జెంటుగా "టైలర్స్" మరియు "కట్టింగ్ మాస్టర్స్" కావలెను. మంచి రేటు ఇవ్వబడును. CMK యూనిఫామ్స్, న్యూ మారుతినగర్, కొత్తపేట్. ఫోన్: 9346127174, 9393109500. NT-319751

### CHANGE OF NAME

★I, SAI GORANTLA, S/o. Gorantla Surendra Babu, R/o. 8-3-678, Flat No. 106, Sri Sairam Manor, Topaz Block, Pragati Nagar, Yousufguda, Hyderabad-500 045 have Changed My Name to TARAK SAI GORANTLA. NT-32910

★I, GOPALA KRISHNA MURTHY, R/o. P.No. 40, Bajrang Nagar Colony, Risala Bazar, Sec-bad, T.S.-500 010. I have Changed My Name from GOPALA KRISHNA MURTHY to MUSUNURI VENKATA GOPALA KRISHNA MURTHY, vide affidavit Dt: 04-03-2024. NT-319991

### LOST

★నేను, దీప్తి ఆచంట, W/o. సందీప్ రాయుడు, R/o. ఫ్లాట్ నెం. 210, సుమధుర అక్రోపోలిస్, మాధవరెడ్డి కాలనీ, నానక్‌రామ్‌గూడ, విప్రో సర్కిల్ దగ్గర, గచ్చిబౌలి, హైదరాబాద్-500 032, తెలంగాణ రాష్ట్రం. నేను పాస్‌పోర్ట్ నెం. PA6008429 ఆస్ట్రేలియన్ పాస్‌పోర్ట్‌ని కలిగి ఉన్నానని ప్రకటిస్తున్నాను. 22-02-2024 రోజు నేను ఇంటిని ఒక ఫ్లాట్ నుండి మరొక ఫ్లాట్‌కి మారుస్తున్నప్పుడు పోయినది. ఎవరికైనా దొరికినచో దయచేసి సంప్రదించండి: 8519921892. NT-311804

★I, RAMA KRISHNA, S/o. K.Raju, R/o. H.No. 02-067/271 to 294 & 296/18, Shirdi Hills, Mahadevapuram, Hyderabad-500 055. Lost My Original Passport bearing No. F7745122 while travelling from Gajularamaram to Shirdi Hills. If found, please Contact: 9482412646. NT-1870

### గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

Cell: 9848077857

: 9182777202

మల్కాజిగిరి, E.C.I.L: 9182777125

అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126

ఉప్పల్, తార్నాక : 9182777806

L.B.నగర్, వనస్థలిపురం : 9182777209

దిల్‌సుఖ్‌నగర్ : 9182777805

B.N.రెడ్డి నగర్ : 9182777204

కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205


## అక్రమంగా రేషన్ బియ్యం తరలింపు..

- ఇద్దరి అరెస్ట్.. పరారీలో మరో వ్యక్తి
- 31.7 టన్నుల రేషన్ బియ్యం, 2 సెల్‌ఫోన్లు స్వాధీనం



సంజీవరెడ్డి, పరమేశ్వర్

మన్సూరాబాద్, మార్చి 8: అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న కేసులో ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. మరో నిందితుడు పరారీలో ఉన్నాడు. నిందితుల నుంచి 31.7 టన్నుల రేషన్ బియ్యం, 2 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటన ఎల్బీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. ఎల్బీనగర్, ఫ్రూట్ మార్కెట్ ఎదురుగా ఉన్న ప్రజానివాస్ సమీపం నుంచి.. కేఏ 56 7807 నంబర్ లారీలో అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్నారు. శుక్రవారం మధ్యాహ్నం 1:45 గంటల సమయంలో పెట్రోలింగ్ చేస్తున్న సమాచారంతో పోలీసులు అక్కడి చేరుకున్నారు. సంగారెడ్డి జిల్లా, జహీరాబాద్, పస్తాపూర్ గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ డి.సంజీవరెడ్డి (31)తో పాటు అతడికి సహాయకుడిగా పని చేస్తున్న కర్నాటక, మంగళగిరికి చెందిన పరమేశ్వర్ (24)ను అరెస్ట్ చేశారు. మలక్‌పేట్‌కు చెందిన రిజ్వాన్ లారీలో ఉన్న 31.7 టన్నుల రేషన్ బియ్యాన్ని గుజరాత్‌కు తరలిస్తున్నట్లు విచారణలో తేలింది. కాగా రిజ్వాన్ పరారీలో ఉన్నాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వేర్వేరు ప్రాంతాల్లో ఆరుగురు అదృశ్యం

జవహర్‌నగర్, మార్చి 8: ఇంటి నుంచి పాఠశాలకు వెళ్తున్నామని విద్యార్థులు అదృశ్యమైన సంఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాగరాజ్ కథనం ప్రకారం.. యాప్రాల్ శాంతినగర్‌కాలనీలో రాజేశ్ మాంఝీ కుటుంబసభ్యులతో ఉంటున్నాడు. ఈ నెల 7న రాజేశ్ కుమారులు ప్రిన్స్ కుమార్(16), ప్రియాన్స్ కుమార్(13) పాఠశాలకు వెళ్తున్నామని తిరిగిరాలేదు. వారి సమాచారం లభించకపోవడంతో పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తులో ఉంది.



ప్రిన్స్ కుమార్



ప్రియాన్స్ కుమార్

### స్నేహితుడితో వెళ్లొద్దన్నందుకు..

☞ స్నేహితుడి కుటుంబంతో కలిసి బయటకు వెళ్తున్నానని తండ్రిని అడగ్గా.. నిరాకరించడంతో యువకుడు అదృశ్యమయ్యాడు. దమ్మాయిగూడలోని కడలి చైతన్య కుమారుడు కడలి లోకేశ్(19). ఈనెల 7న ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబసభ్యులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.



లోకేశ్ (ఫైల్)

### జమ్మిగడ్డ ప్రాంతంలో మరొకరు..

☞ ఇంటి నుంచి బయకువెళ్లిన మహిళ అదృశ్యమైంది. జమ్మిగడ్డలోని భరత్‌నగర్‌లో జార్జ్, తన భార్య మరియమ్మతో అద్దె ఇంట్లో ఉంటున్నాడు. గతనెల 29న మరియమ్మను ఇంటివద్దే ఉంచి నిజామాబాద్‌కు వెళ్లాడు. ఈ క్రమంలో ఈనెల 7న మరియమ్మ(26) ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఇంటి యజమాని జార్జ్‌కు సమాచారమిచ్చారు. ఈ మేరకు కుటుంబసభ్యులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.



మరియమ్మ(ఫైల్)

### తరచూ ఫోన్లో మాట్లాడొద్దన్నందుకు...

☞ తరచూ ఫోన్లో మాట్లాడొద్దన్నందుకు మహిళ అదృశ్యమైంది. దమ్మాయిగూడలోని అంజనాద్రికాలనీలో మరపాక రవి, భార్య సంధ్యారాణితో కలిసి నివసిస్తున్నాడు. ఫోన్లో సంభాసించొద్దన్నందుకు భార్యభర్తల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ నెల 8న సంధ్యారాణిని ఇంటి వద్ద దింపమని పనివాడికి చెప్పి భర్త పంపించాడు. దమ్మాయిగూడ చౌరస్తాకు రాగానే వాటర్‌బాటిల్ కొనేందుకు బైక్‌ను ఆపాలని కోరింది. ఈ క్రమంలో సంధ్యారాణి(22) కనిపంచకుండా వెళ్లింది. కుటుంబసభ్యులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.



సంధ్యారాణి(ఫైల్)

### గండిమైసమ్మలో ప్రైవేట్ ఉద్యోగి..

☞ దుండిగల్, మార్చి 8: ఇంటి నుంచి వెళ్లిన ప్రైవేట్ ఉద్యోగి అదృశ్యమైన సంఘటన దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోచోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు.. దుండిగల్ మున్సిపాలిటీ పరిధి గండిమైసమ్మలోని మేఘనా రెసిడెన్సీలో ఉంటున్న సతీశ్(36) బాచుపల్లిలోని రెడ్డీస్‌ల్యాబ్‌లో పనిచేస్తున్నాడు. ఈనెల 6న మధ్యాహ్నం ఉద్యోగానికి వెళ్తున్నానని బయటకు వెళ్లిన సతీశ్.. రాత్రి వరకూ ఇంటికి చేరుకోలేదు. దీంతో ఆందోళనకు గురైన భార్య సత్యగౌరి, ఆయన పనిచేస్తున్న పరిశ్రమలో విచారించగా విధులకు హాజరుకాలేదని తేలింది. స్నేహితులు, బంధువుల ఇండ్లల్లోనూ ఆరా తీసినా ఫలితంలేక శుక్రవారం దుండిగల్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



సతీశ్ (ఫైల్)

## ట్రాన్స్‌ఫార్మర్లకు మంటలు.. తప్పిన పెను ప్రమాదం

చాదర్‌ఘాట్, మార్చి 8: మలక్‌పేట ప్రధాన రహదారిపై ప్రమాదవశాత్తు రెండు ట్రాన్స్‌ఫార్మర్లలో మంటలు చెలరేగిన ఘటన శుక్రవారం మలక్‌పేట లాల అజహర్ హోటల్ చౌరస్తా వద్ద జరిగింది. సకాలంలో అగ్నిమాపక సిబ్బందితోపాటు విద్యుత్ శాఖ ఫ్యూజ్ ఆఫ్ కాల్ సిబ్బంది స్పందించి మంటలను అదుపులోకి తెచ్చారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. రెండు 100కేవీ విద్యుత్ ట్రాన్సఫార్మర్లు, విద్యుత్ తీగలకు మంటలు చెలరేగాయి. స్థానికులు అగ్నిమాపక సిబ్బంది, విద్యుత్ శాఖ అధికారులకు సమాచారమివ్వడంతో ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. అనంతరం కొత్త కేబుళ్లను ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరా పునరుద్ధరించారు. చెత్తకు నిప్పంటించడంతో ప్రమాదం చోటుచేసుకుందని అధికారులు అనుమానిస్తున్నారు.



మంటలను అర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

## అనుమానాస్పదస్థితిలో వ్యక్తి మృతి

కాచిగూడ, మార్చి 8: అనుమానాస్పదస్థితిలో వ్యక్తి మృతిచెందాడు. కాచిగూడ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీకాంత్‌రెడ్డి, ఎస్సై పి.రవికుమార్ తెలిపిన వివరాలు.. నింబోలిఅడ్డాకు చెందిన సంజయ్‌బాబు జైస్వాల్(50) న్యాయవాది. ఎడ్యుకేషన్ కన్సల్‌టెన్సీ నిర్వహిస్తున్నాడు. 2001లో దీపికతో జైస్వాల్‌కు వివాహమైంది. ఇద్దరి మధ్య గొడవలు వచ్చాయి. దీంతో 2012 నుంచి మరో మహిళతో పోచంపల్లిలోని దేశ్‌ముఖ్ గ్రామంలో ఉంటున్నాడు. శుక్రవారం ఉదయం సంజయ్‌బాబుకు గుండెనొప్పి రావడంతో గ్రామంలోని ఇంట్లోనే మృతిచెందాడు. సమాచారం తెలుసుకున్న మొదటి భార్య దీపిక భర్త మృతదేహన్ని నింబోలిఅడ్డాకు తీసుకొచ్చింది. కాచిగూడ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్సై రవికుమార్ ఆధ్వర్యంలో మృతదేహన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

## ప్రజాభవన్ వద్ద చోరీ.. కేసు నమోదు

ఖైరతాబాద్, మార్చి 8: తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారిక నివాసం మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజాభవన్ ప్రధాన గేటుకు సమీపంలో చోరీ జరిగింది. వివేకానంద హాస్పిటల్ పక్కన సెక్యురిటీ గేటు వద్ద వాహనాలు లోనికి వెళ్లేందుకు స్కాన్ చేసే గది ఉంది. అక్కడ ఉన్న అల్యూమినియం ఫ్రేమ్‌లను శుక్రవారం తెల్లవారుజామున మధు అనే వ్యక్తి కొన్నింటిని ఆటోలో వేసుకొని తీసుకెళ్తున్నాడు. అక్కడే విధులు నిర్వహిస్తున్న పోలీసులు నిందితుడిని పట్టుకొని ఎస్సై ఇబ్రహీంకు అప్పగించారు. విచారించగా చోరీ చేసినట్లు అంగీకరించాడు. దీంతో విధుల్లో ఉన్న ఎస్సై పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఐపీసీ 379, రెడ్‌విత్ 511 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇదే కేసులో ఆటో డ్రైవర్ డేవిడ్‌ను కూడా అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు సమాచారం.

## ట్యాంకర్ కిందపడి సైక్లిస్ట్ మృతి

శేరిలింగంపల్లి, మార్చి 8: ప్రమాదవశాత్తూ ట్యాంకర్ కిందపడి ఓ సైక్లిస్ట్ మృతి చెందిన సంఘటన గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై మహేందర్‌రెడ్డి తెలిపిన వివరాలు.. ఒడిషాకు చెందిన రమేశ్ బేహ్రా (43) శ్రీరాంనగర్‌కాలనీ ఎ బ్లాక్‌లో ఉంటూ మాదాపూర్‌లోని ఓ హోటల్‌లో హెల్పర్‌గా పనిచేస్తున్నాడు. శుక్రవారం మధ్యాహ్నం 3.30 గంటల సమయంలో కాలనీ సి బ్లాక్‌లో సైకిల్‌పై వెళ్తున్నాడు. ప్రధాన రహదారిపై వస్తున్న ట్యాంకర్‌ను గమనించకుండా ప్రమాదవశాత్తు వాటర్ ట్యాంకర్ వెనుక టైరు కిందపడడంతో తల ఛిద్రమై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కొడుకులు ఉన్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.